# భారతంలో ఒక పర్వం

కె. ఆర్. కె. మోహన్



ఆ మల్టీ స్టోరీడ్ బిల్డింగ్‌లో మూడో అంతస్తు బాల్కనీలో నుంచొని కిందికి చూస్తున్నాడు రాజారావు. భార్యామణి పిల్లలతో పుట్టింటికి వెళ్ళడంతో ఒక్కడూ కూర్చుని కూర్చుని విసు. గువుడితే కాలక్షేవం కోసం బాల్కనీలోకి వచ్చి రోడ్డు వంక చూస్తున్నాడు.

ఇంతలో - "అమ్మా! తల్లీ! ఓ ము ద్దేయం డమ్మా!" అన్న పిలుపుతో తల కిందికి దించి చూశాడు రాజారావు.

గ్రౌండ్ ఫ్లోర్ ముందు ఒక ముష్టి కుర్రవాడు నిలబడి అరుస్తున్నాడు. వాడికి వదిహేడు వద్దెనిమి దే ళ్ళుంటాయి. వాడిని చూస్తూ - "వెధవలకి వని చేసుకోడానికి ఒళ్ళొంగదు కాని ముష్టెత్తుకోడానికి తయారు" అనుకున్నాడు. ఇంతలో రాత్రి తాను చేసుకున్న వంట మిగిలిపోయిన విషయం గుర్తుకి వచ్చింది. రాత్రి తాను వండిన వంట వేడిమీదే నోటి కెక్కలేదు. ఆ చద్దికూడు ఇంకేం తింటాడు? భార్యామణి ఊళ్ళో లేని రెండు రోజుల నుంచీ చేతులు కాల్చుకుంటున్నాడు. ఇక ఆ ప్రయోగాలు చేసే ఓపికా, కోరికా పోయాయి. ఆ పూటకి హోటల్‌కి వెళ్ళి ఎంగిలివడా లనుకున్నాడు. అందువల్ల ఆ చద్ది అన్నాన్ని ముష్టివాడికి వడేసే ఉద్దేశంతో చప్పట్లు కొట్టి వాడిని పిలిచాడు. వాడు తల ఎత్తాక పైకి రమ్మని సైగ చేస్తూ గట్టిగా అరిచాడు.

ముష్టివాడు మెట్లవేపు సాగగానే, తాను మిగిలిపోయిన అన్నం, కూరా తేవడానికి వంటింట్లోకి వెళ్ళాడు.

అవి తెచ్చేసరికి ముష్టివాడు వచ్చి గుమ్మం ముందు నిలబడి ఉన్నాడు - చేతిలో గిన్నెలు, భుజాన జోలెతో.

చద్ది వంటకాలు తెస్తూనే - "ఏరా! ఇలా ముష్టెత్తుకోకపోతే ఎక్కడైనా వని చేసుకోకూడదూ?" అన్నాడు రాజారావు.

"వని ఎక్కడ దొరుకుతోంది బాబయ్యా! తిరిగి తిరిగి బేజారయిపోయింది. ఇలా తిట్లు తింటూ బతకడానికి సరదానా దొరా! మీ రేదైనా వనిప్పించండి. మీ కాలి దగ్గరే వడుంటా. ఏ వని చెప్పినా చేస్తా?" అన్నాడు వాడు.

వాడు చెప్పిందీ నిజమే! చదువుకున్న వాళ్ళకే వనులు లేవు. కూలి వనికి సిద్ధమైనా అవీ దొరకడం లేదు - అనిపించింది రాజారావుకి.

కూర గిన్నెలో వేసి, అన్నం జోలెలో వేసి వాడి వంక నిశితంగా చూశాడు. ఏదైనా వని గురించి చెప్తాడేమో నన్న ఆశతో వాడు రాజారావు వంకే ఆశగా చూస్తూ వెళ్ళకుండా అక్కడే ఉండిపోయాడు.

వాడు బతికి చెడ్డవాళ్ళ కుటుంబానికి చెందిన పిల్లవాడేమో, మంచి చాయతో ఉన్నాడు. వాడి ఒంటిమీదున్న బట్టలు నల్లగా అట్టకట్టి ఉన్నాయి. పైగా వాటినిండా చిరుగులు. అయినా వాడి ఒంటి చాయకి ఆ నలుపు బారిన బట్టలు చక్కని మాచింగ్ అయి వాడి చాయను ఇనుమడింపజేస్తున్నాయి. వాడివి చక్కని ముఖకవళికలు. వాడి ఒంటినున్న మురికిని

వదలగొట్టి, మంచి బట్టలు కట్టి షోకు చేస్తే కలవారి బిడ్డల్ని తలదన్నేట్లుంటాడు.

రాజారావు పని విషయం ఏమీ చెప్పకపోయేసరికి కొంచెంసేపుండి - "అయ్యా! వస్తాను" అన్నాడు వాడు.

అప్పటికే రాజారావు మనసులో ఒక ఆలోచన మెదులుతోంది. తాను అయిదారేళ్ళ క్రితం కుట్టించుకున్న పాంటూ, షర్టూ ఉన్నాయి - ఏదో పండక్కి మామగారు పెట్టారు. ఆయన కంటికి అవి ఎలా నచ్చాయో కాని అవి ఖరీదైనవే అయినా ఆ డిజైనులు, రంగులు చూస్తే తనకి కడుపులో తిప్పినట్లయింది. పండక్కి పెట్టారు కనుక తప్పనిసరిగా తీసుకోవలసి వచ్చింది. తీసుకున్నాక అయిష్టంగానే కుట్టించక తప్పలేదు. దానికి తోడు టైలరు కూడా అధ్వాన్నంగా కుట్టాడు. దాంతో వాటిని ఒకే ఒకసారి వేసుకుని పెట్టెలో పడేశాడు.

వాటిని ఎలాగూ తాను వేసుకోడని తెలిసి భార్యామణి స్టీలు గిన్నెల దానికి బేరం పెట్టింది కాని, ఈ అయిదేళ్ళలో బేరం కుదరక అవి పెట్టెలోనే ఉండిపోవలసి వచ్చింది. ఎప్పటికైనా వాటికి మంచి ధర వచ్చి బోలెడు స్టీలు గిన్నెలు వస్తాయన్న నమ్మకంతో ఉంది ఆ ఆశాజీవి. ఉంచిన కొద్దీ అవి పిగిలిపోయి చివరకి ఊరికే ఇస్తామన్నా ఎవరూ తీసుకోని పరిస్థితి వస్తుందేమో అని తన అనుమానం. ఇంట్లో ఉంటే వాటికి ఎప్పటికీ చెర విముక్తి కలుగదు కనుక భార్యామణి లేని ఈ అవకాశం చూసి వాటిని వీడికి దానం చేసేస్తే బాగుంటుం దనిపించింది అతనికి.

"ఒరేయ్! ఉండు" అని లోపలకి వెళ్ళి ఆ పాంటూ, షర్టూ తెచ్చి వాడి కిచ్చాడు రాజారావు. మామగారి సెలక్షన్ అతనికి నచ్చలేదు కాని, అవి నిజానికి ఖరీదైన బట్టలు. అంత ఖరీదు దుస్తుల్ని ఇస్తే తన కళ్ళను తానే నమ్మలేకపోయాడు ఆ ముష్టి కుర్రాడు. భయం భయంగా "బాబూ!" అన్నాడు.

"తీసుకోరా నేను వాటిని వాడడం లేదు" అన్నాడు రాజారావు.

ఆ ముష్టివాడి కళ్ళు మిల మిలా మెరిశాయి. ఆ బట్టల వంక ఒక్కసారి తనివితీరా చూసి - "దండం బాబూ!" అంటూ రెండు చేతులూ ఎత్తి నమస్కరించాడు.

"నీ పే రేమిట్రా?" అని అడిగాడు రాజారావు.

"రామూ!" అన్నాడు వాడు.

"సరే... పో..." అన్నాడు రాజారావు.

వాడు వెళ్తుంటే తా నిచ్చిన బట్టల్లో వాడి రూపాన్ని ఊహించుకోసాగాడు రాజారావు. ఆ బట్టల పొడుగు వాడికి సరిపోతుంది. ఎటొచ్చీ కొంచెం వదు లవుతాయి. అయినా వర్వాలేదు. అట్టలు కట్టిన ఆ కుళ్ళు గుడ్డలకంటే ఇవి ఎంతో నయం!" అని అనిపించింది. ఒక మంచి పని చేసినట్లు మనసు ఎంతో ఆనందంలో తేలియాడింది. ఉషారుగా ఈల వేసుకుంటూ బట్టలు మార్చుకుని ఇల్లు తాళం పెట్టి బయటికి బయలుదేరాడు.

** ** **

అయిదు రోజులు గడిచాయి.

ఆ రోజు సాయంత్రం షికారుగా పార్కుకి బయలుదేరాడు రాజారావు. మునిసిపల్ పార్కు దగ్గరున్న చెత్తకుండీ ముందు కాగితాలు ఏరుకుంటూ కనిపించాడు రాము. వాడి ఒంటిమీద ఎప్పటిలాగా అట్టలు కట్టిన కుళ్ళు బట్టలే ఉన్నాయి. అది చూడగానే రాజారావుకి కడుపు ఉడికిపోయింది. "నే నిచ్చిన బట్టలు వీడు ఎక్కడో అమ్మేసుకుని ఉంటాడు. ఎంతైనా వీళ్ళు నీచబుద్ధి పోనిచ్చుకోరు. వాళ్ళను ఉద్ధరించుకోవా లనుకోవడం నాదే బుద్ధి తక్కువ" అనుకున్నాడు మనసులో.

"ఏమో! అవి ఖరీదైన బట్టలు కాబట్టి అప్పుడప్పుడు వేసుకోవచ్చునన్న ఉద్దేశంతో, ఇంట్లో దాచుకున్నాడేమో!" అని మళ్ళీ అనిపించింది.

వస్తున్న కోపాన్ని అణచుకుంటూ రామూకి దగ్గరగా వెళ్ళి నుంచున్నాడు రాజారావు. మనిషి అలికిడి విని తలెత్తి అటు చూశాడు రాము. రాజారావుని చూడగానే భయంతో వణికిపోయాడు.

"హు! సందేహం లేదు. ఆ బట్టల్ని అమ్మేసుకున్నాడు. అందుకే భయంతో వణికి చస్తున్నాడు" అనుకున్నాడు రాజారావు.

"ఏరా, బాగున్నావా?" అని అడిగాడు కోపాన్ని అణచుకుంటూ.

"చిత్తం దొరా!" అంటూ నసిగాడు రాము.

"నే నిచ్చిన బట్టలు ఏం చేశావు? అమ్మేసుకున్నావా?" గద్దించి అడిగాడు రాజారావు.

రాము కళ్ళలో గిరుక్కున నీళ్ళు తిరిగాయి. "లేదు బాబూ!" అంటూ కళ్ళు తుడుచుకున్నాడు.

"మరి?" అన్నాడు రాజారావు కటువుగా.


"ఏం చెప్పమంటారు బాబూ! మీ రిచ్చిన బట్టల్ని సంతోషంతో చూసుకుంటూ తీసుకెళ్తుంటే ఓ పోలీసాయన నన్ను పట్టుకున్నాడు - "ఏరా... ముష్టి లంజాకొడకా! ఎక్కడ్నుంచి ఎత్తుకొచ్చావురా ఈ బట్టలు?" అంటూ చావకొట్టాడు బాబూ! "నేను దొంగతనం చేయలేదు' బాబూ. ఓ ధర్మాత్ముడు ఇచ్చాడు" అని చెప్తే, "కతలు సెప్తావురా గాడిదకొడకా... ఇంతమంచి బట్టల్నిచ్చే నా కొడుకు ఎవడ్రా? నన్ను బేవకూఫ్‌ని చేద్దా మనుకుంటున్నావట్రా?" అంటూ నానా బూతులు తిడుతూ, నన్ను ఈడ్చుకుంటూ వెళ్ళి పోలీస్ లాకప్‌లో పడేశాడు దొరా. ఒక రోజంతా అక్కడే

### బొప్పి

"ఏంటి? ముఖం అంతా అలా బొప్పికట్టింది? బొరలాగాని పడ్డావా?"

"అబ్బే పేపర్ బోయ్‌కి దసరా మామూలు ఎగ్గొట్టాను. ఆ కసి కొద్దీ రోజూ పేపర్ మొఖాని కేసి కొడుతున్నాడు."

\- షేక్ బాజీ [మార్టేరు]



ఉంచి చచ్చేట్టు కొట్టి, మర్నాడు వదిలారు దొరా! ఆ బట్టల్ని ఆ పోలీసాయనే కాజేశాడు. మీ ఇల్లు చూపిస్తానని చెప్పినా వినలేదు దొరా!" అంటూ వెక్కి వెక్కి ఏడవసాగాడు రాము.

"అరే... ఎంత పనయింది. నీకు మంచి చేద్దా మనుకుంటే ఇలా అయిందా?" అంటూ నొచ్చుకున్నాడు రాజారావు.

ఏడుపు కొంచెం తగ్గాక - "చూడండి దొరా! ఎన్ని దెబ్బలు కొట్టారో" అంటూ పాంటు పైకి లాగాడు. మోకాళ్ళు రెండూ చీరుకుపోయి పుళ్ళు అయ్యాయి. వాటికి గుడ్డలు కట్టుకున్నాడు. మోచేతులకీ దెబ్బలు తగిలాయి. ఎడమ బుగ్గ కమిలిపోయి ఉంది. ఆ తరువాత చొక్కా ఎత్తి వీపు చూపించాడు. లాఠీ వాతలు నల్లగా కమిలి ఇంకా కనిపిస్తూనే ఉన్నాయి.

ఆ దృశ్యం చూడలేక కళ్ళు మూసుకున్నాడు రాజారావు.

"బాబూ! ఆ తరువాత నా గోడు చెప్పుకుందామని మధ్యానేల మీ ఇంటికి వచ్చాను. ఇల్లు తాళం పెట్టి ఉంది. కిందికి దిగి వస్తుంటే మీ ఇరుగు పొరుగు వాళ్ళు పట్టుకుని - "ఎవ రింట్లో దొంగతనం చేయడానికి వచ్చావురా?" అంటూ చావకొట్టారు బాబూ! మొత్తం ఆ మేడలో ఉన్న వారంతా వచ్చి త లో దెబ్బా వేశారు బాబూ! నేను "అయ్యగారి కోసం వచ్చాను" అంటే "ఎవర్రా... ఆ అయ్యగారు? ఆయన పే రేమిటి?" అని అడిగారు. తమ పేరు నాకేం తెలుసు? ఈ మేడమీద ఉంటారనీ, ఇంటికి తాళం వేసుంటే వెళ్ళిపోతున్నాననీ చెప్తే - "తాళం వేసున్న ఇంట్లో దొంగతనం చేయడానికి వచ్చా వన్నమాట" అంటూ మళ్ళీ కొట్టారు బాబూ. చివరకి ఎవరో పెద్దాయన కల్పించుకుని "ఎక్కువ కొట్టకండి. చచ్చిపోతాడు" అనడంతో మరో నాలుగు కొట్టి వదిలిపెట్టారు బాబూ!" అంటూ మళ్ళీ భోరుమన్నాడు రాము.

రాజారావుకి జ్ఞాపకం వచ్చింది. తాను ఇంటికి తాళం పెట్టి ఆఫీసుకి వెళ్ళిపోయాడు. ఆ సాయంత్రం తిరిగి ఇంటికి వచ్చేసరికి ఇరుగు పొరుగు వారు వచ్చి తన ఇంట్లో దొంగతనం చేయడానికి ఎవడో వచ్చాడనీ, తామంతా ఆ దొంగని పట్టుకుని చావకొట్టి పంపించామనీ చెప్పారు. ఆ వచ్చింది రామూయే నన్నమాట!

వాళ్ళు దొంగని పట్టుకున్నామని చెప్పినప్పుడు తన ఇంటిని దొంగతనం జరక్కుండా రక్షించినందుకు ఎంతో సంతోషించి, వాళ్ళకి కృతజ్ఞతలు చెప్పుకున్నాడు రాజారావు. కాని జరిగింది తెలిశాక, వాళ్ళని తలచుకుంటేనే కంపరం కలిగింది. ఆ బిల్డింగ్‌లో తనతో కలిపి ఎనిమిది కాపరాల వా ళ్ళున్నారు. వాళ్ళలో నలుగురు ప్రభుత్వాధికారులు, ఇద్దరు వ్యాపారస్థులు, ఒకరు కంట్రాక్టర్. ఆ ప్రభుత్వాధికారులు నలుగురూ రోజూ భారీగా లంచాలు కళ్ళజూడందే ఇంటికి రారన్న ప్రఖ్యాతి గడించినవారు. ఇద్దరు వ్యాపారులూ కల్తీ వ్యాపారంలోనూ, నల్లబజారులోనూ ఆరితేరినవారు. రెండు మూడుసార్లు పట్టుబడ్డారు కూడా. కంట్రాక్టర్ మసి పూసి మారేడుకాయ చేసి ప్రభుత్వానికి టోపీ పెట్టగల దిట్ట. ఒక్క మాటలో చెప్పాలంటే వీరంతా ఘరానా దొంగలు. ఈ 'పెద్దమనుషులు' చేరి నోరూ, వాయీ లేని వాడిని దొంగగా చిత్రించి తమ ప్రతాపం చూపించుకున్నారు. వీరే నన్నమాట తన ఇంట్లో దొంగతనం జరక్కుండా కాపాడిన 'ధర్మ రక్షకులు!' వారిని తలుచుకుంటేనే ఒళ్ళు మండింది రాజారావుకి.

ఏడుస్తున్న రాముని అక్కున జేర్చుకుని ఓదార్చా లనిపించింది. కాని అది పబ్లిక్ రోడ్ కావడంతో అందుకు సాహసించలేకపోయాడు.

"రాము! నీకు జరిగిన అన్యాయానికి నాకు చాలా బాధగా ఉంది. నీకు మంచి చేయా లనుకుంటే చెడు అయింది" అన్నాడు ఆవేదనతో.

"మా పేదోళ్ళ బతుకులే అంత దొరా! మా కర్మకి మీరేం చేస్తారు?" అన్నాడు అనుభవసారం జీర్ణించుకున్నట్లు రాము. ఒక్కసారి ఆగి కళ్ళు తుడుచుకుని - "అన్ని దెబ్బలు తిన్నాక ఊరి చెరువులో దూకి చచ్చిపోవా లనిపించింది దొరా! కాని జబ్బుతో ఉన్న అమ్మా నాన్నల్నీ, చిట్టి తమ్ముళ్ళు, చెల్లెళ్ళని చూసి ఆ పని చేయలేకపోయాను" అన్నాడు.

"అంటే... ఆ పెద్ద సంసారానికి ఈ చిన్నవాడే పెద్ద దిక్కన్నమాట. ఈ వయసులో వీడికి ఎంతటి బరువు బాధ్యతలు!" అనిపించింది రాజారావుకి.

"రామూ... ఈ పైసలు తీసుకో!" అంటూ పది రూపాయలు తీసి ఇయ్యబోయాడు రాజారావు.

"వద్దు దొరా! వద్దు. దానధర్మాలు నా కొద్దు. నా కేమన్నా పని చూపించండి. కష్టపడి పని చేసి కలో, గంజో తాగి బతుకుతాం" అన్నాడు రాము.

"పర్వాలేదులే రామూ... తీసుకో. నీ చేతిలో మంచి బట్టలు కనిపించాయి కనుక దొంగిలించా వనుకుని పోలీసులు పట్టుకున్నారు. ఈ డబ్బులు నీ జేబులో ఉంటే ఎవరికి తెలుస్తుంది!" అన్నాడు రాజారావు నచ్చచెప్తూ.

"బాబూ! మీరు ఇకముందు ఎవరికైనా బట్టలు ధర్మం చేయదలిస్తే బాగా చిరిగిపోయినవీ, తుక్కు తుక్కు అయినవి ఇయ్యండి. నాకైతే పైసలు కూడా వద్దు. పని చూపించండి చాలు" అన్నాడు రాము పట్టుదలగా.

"అలాగే! నీకు పని చూపించడానికి తప్పకుండా ప్రయత్నిస్తాను. కాని పని ఈ రోజుల్లో అంత వెంటనే దొరకదుగా. అందుకని నా తృప్తికోసం ఇప్పటికి ఈ డబ్బు తీసుకో. లేకుంటే నా మనసు చాలా బాధపడుతుంది" అన్నాడు రాజారావు.

"దొరా! మీ రింతగా చెప్తున్నారు కనుక తీసుకుంటున్నాను కాని, నాకు పని చూపించి పుణ్యం కట్టుకోండి" అన్నాడు మళ్ళీ రాము.

"సాధ్యమైనంత త్వరలో తప్పక చూపిస్తాను" అంటూ, పది రూపాయలు వాడి చేతిలో పెట్టి - "ఆ మరి... ను వ్వెక్కడ ఉంటావు?" అన్నాడు రాజారావు.

"ఇలాగే రోడ్లమ్మట చెత్త కాగితాలు ఏరుకుంటుంటాను బాబూ! ఉండేదైతే ఈ పార్కు వెనకాల గుడిసెల్లో ఉంటాను. నాంచారయ్య కొడుకు రాము అంటే ఎవరైనా చెప్తారు" అన్నాడు రాము.

"వస్తాను రాము. పని దొరికిందని చెప్పడానికే మళ్ళీ నిన్ను కలిసేది" అంటూ వెళ్ళిపోయాడు రాజారావు.

రాము దూరమవుతున్నా - "బాబూ! నాకు పని చూపించండి" అంటున్న వాడి మాటలే అతన్ని వెంటాడసాగాయి. ★

## ఏం కొన్నారు?

ముగ్గురు వ్యక్తులు మాట్లాడుకుంటున్నారు.

"ఈ ఏడాది దసరా మామూళ్ళతో స్కూటర్ కొన్నాను." మొదటి వ్యక్తి చెప్పాడు.

"నేను కలర్ టీ.వీ. కొన్నాను." రెండో వ్యక్తి చెప్పాడు.

"నేనైతే 'అల్లుణ్ణి' కొన్నాను." చెప్పాడు అంతసేపూ మౌనంగా ఉన్న మూడో వ్యక్తి.

- షేక్ బాబ్జీ [మార్టేరు]

